ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం - అద్దె వాహనములు సమకూర్చిన శ్రీకాంత్ టూర్స్ & ట్రావెల్స్ విజయవాడ ఎస్.ఆర్.ఎస్. ట్రావెల్స్ విజయవాడ, తెన్నేటి ట్రావెల్స్ విజయవాడ, మరియు శైలజ ట్రావెల్స్, విజయవాడ లకు డిసెంబర్, 2019(పాక్షికం) మరియు జనవరి, 2020 నెలలకు అయిన ఖర్చు రూ.6,12,984/- (ఆరు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు) ను మంజూరు చేయుట – పునఃప్రమాణీకరణ (Revalidation) - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య: 863 తేదీ: 20-05-2020.

పరిశీలించండి:-

1. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 973/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2020, తేది:26-02-2020.
2. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 973/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2020, తేది:26-02-2020.
3. జీ.ఓ. ఆర్ టి సంఖ్య: 467, సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ, తేదీ: 05-03-2020.

***

ఉత్తర్వు:

పై సూచిక 3 లో డిసెంబర్, 2019(పాక్షికం) మరియు జనవరి, 2020 నెలలకు శ్రీకాంత్ టూర్స్ & ట్రావెల్స్ విజయవాడ, ఎస్.ఆర్.ఎస్. ట్రావెల్స్ విజయవాడ, తెన్నేటి ట్రావెల్స్ విజయవాడ మరియు శైలజ ట్రావెల్స్, విజయవాడ సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.6,12,984/- (ఆరు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్యులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట, నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్. సి) శాఖ వారు 2019-20 ఆర్థిక సంవత్సరములో సరిపడా నిధులు లేనందున త్రిప్పి పంపినారు.

2. కావున పై సూచిక 3 లో జారీ చేసిన ఉత్తర్వులను 2020-21 ఆర్థిక సంవత్సరమునకు పునఃప్రమాణీకరణ (Revalidation) చేయడమైనది.

3. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు పైన పునఃప్రమాణీకరణ (Revalidation) చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

ప్రవీణ్ ప్రకాష్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, (రాజకీయ)(పూర్తి అదనపు బాధ్యతలు)

ఈ క్రింది వారికి

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)

డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి

ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహింపట్నం, విజయవాడ.

శ్రీకాంత్ టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ

ఎస్. ఆర్.ఎస్. ట్రావెల్స్, విజయవాడ

తెన్నేటి ట్రావెల్స్, విజయవాడ

శైలజ కార్ ట్రావెల్స్, విజయవాడ

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి)